మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## విజయాలను కలిగించే విజయదశమి..

**స్వగ్రామంలో దసరా వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి**


రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వంగూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో అమ్మ వారిని వేడుకుంటూ అన్ని పనుల్లో విజయాలు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. విజయదశమి సందర్భంగా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలోని ఆయన స్వగ్రామంలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం విజయదశమి వేడుకల్లో పాల్గొని గ్రామస్తులతో కలిసి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి చెట్టు దర్శనానికి ప్రజలతో కలిసి వెళ్లారు. సోమవారం కూడా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొని ప్రజలతో కలిసి జమ్మి చెట్టు దర్శనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఆత్మీయ అనురాగాలతో కలిసి మెలిసి విజయదశమి పండుగ పర్వదినాన్ని జరుపుకొని సుఖ సంతోషాలతో మెలుగాలని ఆయన సూచించారు. దసరా పర్వదినాలకు విచ్చేసిన ఎనుముల రేవంత్‌రెడ్డిని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వంగూరు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, కల్వకుర్తి కౌన్సిలర్లు ఏజాస్, సతీష్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రశాంతతకు మారుపేరుగా మహబూబ్‌నగర్..!

## పదేళ్ల తెలంగాణ విజయాలే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచార అస్త్రాలు..

**అభివృద్ధిని,మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలి మంత్రి నిరంజన్‌రెడ్డి**



**వనపర్తి క్రైం,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విజయాలే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచార అస్త్రాలని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం వనపర్తి సంస్థానాధీశులతో కలిసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు జమ్మి ఆకు పెట్టి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, పారిశ్రామిక, ఉపాధి రంగాలలో తెలంగాణను దేశంలో అగ్ర భాగాన నిలిపామన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో వనపర్తి వందేళ్ల భవిష్యత్తుకు బాటలువేశామని పేర్కొ న్నారు..లక్ష ఎకరాలకు సాగునీరు తీసుకువచ్చాం...రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 64 మినీ ఎత్తిపో తల పథకాలతో మిట్ట ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నామని వివరించారు. ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, మత్స్య, వ్యవసాయ కళాశాలలను తీసుకువచ్చామన్నారు. ప్రతిష్టాత్మకంగా ఐటీ టవర్ నిర్మిం చుకోబోతున్నామని తెలిపారు. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రోడ్ల విస్తరణ పూర్తి చేసి చూపించామ న్నారు. ప్రతి తండాకు, ప్రతి గ్రామానికి రహదారులు నిర్మించాం..చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది..

**కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక...**



**కల్వకుర్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తామని చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ నాయకులు ప్రదీప్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మెనిఫెస్టోను ప్రజలెవ్వరు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 డిక్లరేషన్లను సవరణ చేసి మెనిఫెస్టో అని చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. నేడు రాష్ట్రంలో ప్రజలు సీఎం కేసీఆర్‌ను నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే పేదల సంక్షేమానికి ఇందిరమ్మ ఇండ్ల స్థలాలతో పాటు వ్యవసాయ భూమిని పంపిణీ చేయడం జరిగిందని, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్‌రెడ్డి, ఖానాపూర్ సర్పంచ్ బి.వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మిదేవిరఘురాం, నాయకులు భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలమైసయ్యతో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## అంబరాన్నంటిన దసరా సంబురాలు..



**కల్వకుర్తి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** విజయదశమిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంతో గ్రామాల్లో దసరా ఉత్సవాలు అంబరాన్నంటాయి. సోమవారం దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రక్కన గల ప్రభుత్వ స్థలంలో విజయదశమి వేడుకలను నిర్వహించారు. జమి షమీయతే పాపం..షమీ శత్రువినాశనం... అర్జునషయ్యా.. ధనుర్ధారి, రామశయ్య ప్రియదర్శిని అని షమీ పూజను కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, శ్రీశ్రీశ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. విజయదశమి వేడుకల్లో భాగంగా స్వర్ణ భారతి కళా నిలయం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఈ ప్రాంగణం జనసంద్రాన్ని తలపించింది. దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రావణసుర దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు విరాళాలు అందజేసిన దాతలతో పాటు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను పూలమాలలు, శాలువాలుతో ఘనంగా సన్మానించారు. జమ్మి ఆకును ఒకొరికొకరు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో కల్వకుర్తి సీఐ ఆంజనేయులు, ఎస్ఐ రమేష్‌యాదవ్, పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బోజిరెడ్డి, కుడుముల చైతన్య కిశోర్‌రెడ్డి, తలసాని సౌజన్య జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బావండ్ల మధు, నాయకులు ఎడ్మ మాధవరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, దుర్గప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మహబూబ్‌నగర్‌లో ఫ్లాగ్‌మార్చ్..

**ఎన్నికల సందర్భంగా నిర్వహణ : ఎస్పీ హర్షవర్ధన్ వెల్లడి**





**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఎన్నికల సందర్భంగా ఓటర్లలో నమ్మకాన్ని కలిగించడానికి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రెండు ఐటిబిపి కంపెనీలతో పట్టణంలో 10 కి.మీ. మేర మార్చ్‌ఫాస్ట్ నిర్వ హించారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి, గడియారం చౌరస్తా, డిఎంఅం డ్‌హెచ్‌ఓ కార్యాలయం, రామమంది ర్ చౌరస్తా, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ భగీరథ కాలనీ కమాన్, పసుల కృష్ణారెడ్డి గార్డెన్, ఎస్‌ఎస్‌గుట్ట, న్యూ టౌన్, బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లలో నమ్మకాన్ని కల్పించడానికి, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంతో పాటు, శాంతి భద్రతలకు ఆటంకం కల గకుండా పట్టణంలోని 10 కి.మీ. మేర ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఫ్లాగ్ మార్చ్ అనేది విధి నిర్వహణలో ఒకభాగం ఓటర్లలో ముఖ్యంగా నమ్మకాన్ని కలిగించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడం పోలీసుల బాధ్యత అన్నారు. ప్రజలు రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అందించాలని కోరారు. ఎన్నికలకు ఆటంకం కలిగించే చర్యలను తాము ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉంటూనే తమ విధినిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని తెలిపారు.

## చెడుపై మంచి సాధించిన విజయమే దసరా
### ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్
### పాలమూరులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 24 ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటున్నామని ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఒకప్పుడు మతకలహాలు జరిగి అనేకమంది బాధితులుగా మిగిలిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్‌నగర్ ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మునుపెన్నడూ లేనివిధంగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆర్యసమాజ్ మందిరం వద్ద మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ధ్వజధారి కండెకుమార్‌కు పూలమాల వేసిన అనంతరం ఊరేగింపు ప్రారంభమయింది. రాంమందిర్ చౌరస్తా, గడియారం చౌరస్తా మీదుగా ట్యాంక్‌బండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కళాకారులు, పట్టణ ప్రజలతో ఊరేగింపు సందడిగా సాగింది. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఐలాండ్‌లో నాటిన శాశ్వత జమ్మిచెట్టు వద్దకు ర్యాలీ కొనసాగింది. అక్కడ బాణాసంచా పేల్చి దసరా ఉత్సవాలను మరింత శోభాయమానం చేశారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై కళాకారుల భక్తి సంగీత నృత్య విభావరి ఎంతో ఆకట్టుకుంది. పట్టణవాసులు పెద్ద ఎత్తున ట్యాంక్‌బండ్ వద్దకు తరలివచ్చారు. పుర ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. కుల మతాలకతీతంగా అందరూ శాంతి సౌభ్రాతృత్వాలతో జీవిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటి అధ్యక్షుడు డా. వి. మురళీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రకాష్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ధ్వజధారి కండె కుమార్, నాయకులు రాములు, చెరుకుపల్లి రాజేశ్వర్, కెఎస్ రవికుమార్, లక్ష్మణ్, శివరాజ్, ప్రమోద్‌కుమార్, మాల్యాద్రి పాల్గొన్నారు.



జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్




## ఘన విజయం సాధించేది బిఆర్ఎస్సే..!

**తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం: పార్టీ చేరికల సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 24 ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై సబ్బండ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం అమలయ్యే హామీలతో మ్యానిఫెస్టో రూపొందించారని ప్రజలంతా పేర్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. కెసిఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అంటూ అభయమిచ్చేలా మేనిఫెస్టో ఉందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మహబూబ్‌నగర్ 45వ వార్డు టిడిగుట్ట, పాత తోటకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పవన్‌కుమార్, ప్రవీణ్, నరేష్, మణికంఠ, చెన్నకేశవులు, నాగరాజు, శ్రీధర్, బాలకృష్ణ యాదవ్, బాలమణి, లక్ష్మమ్మ, సాకలి లక్ష్మమ్మ, పూసల లక్ష్మమ్మ, సుశీల సహా సుమారు వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు. ఒకప్పుడు రూ. 200ల పింఛన్‌తో బాధలు పడ్డామని కెసిఆర్ పాలనలో రూ. 2016 పింఛన్ వచ్చాక తమ కష్టాలు తీరాయని వృద్ధులు పేర్కొంటున్నారని మంత్రి తెలిపారు. వృద్ధాప్య పింఛన్లను దశల వారిగా రూ. 5 వేల వరకు దివ్యాంగుల పింఛన్లను రూ. 6 వేల వరకు పెంచనున్నట్లు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బిజెపిలు ఆగమాగం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అంటూ తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికి అభయమిచ్చేలా రూ.5లక్షల భీమా లభిస్తుందన్నారు. రైతుబంధు ద్వారా ఇప్పుడు ఇస్తున్న రూ. 10 వేలను పెంచి రూ.16వేలు అందిస్తామన్నారు. అర్హులైన మహిళలకు రూ.3వేల భృతి అంటూ సౌభాగ్యలక్ష్మి రూ.15లక్షలతో కెసిఆర్ ఆరోగ్యరక్ష ఇలా అనేక రకాల హామీలకు ప్రజలు జై కొడుతున్నారని తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం, రూ.400లకే ఎల్పీజి సిలిండర్ అందిస్తామన్నారు. జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సరిత తిరుపతయ్య రాకతో ఉప్పెనై స్వాగతం పలికిన ఉప్పేరు..

**పల్లె పల్లె కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో సరిత తిరుపతయ్య**



**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 24 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత పల్లె పల్లె ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత తిరుపతయ్య ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సరిత రాకతో మహిళలు ఉపెన్నలా గ్రామ మహిళలు, ప్రజలు స్వాగతం పలికారు. గ్రామస్తుల సమస్యలను సరిత దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రధానంగా ఉప్పేరు గ్రామానికి బస్సు సౌకర్యం, రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల కావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సరిత మాట్లాడుతూ గత పాలకుల పుణ్యమా అని గద్వాల నియోజకవర్గంలో గద్వాల మార్పు కోసమై బహుజన బిడ్డగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని సరిత కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి చేతులు రాని ఒకే కుటుంబ నాయకుల పరిపాలనతోనే గ్రామాలు అభివృద్ధి చెందలేదని రోడ్లు, పాఠశాల, మౌలిక సదుపాయాలు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఇంటా సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సరిత అన్నారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు చేనేత, కల్లుగీత కార్మికులకు చేయూతగా 4 వేలరూపాయలు, రైతులకు ఒకేసారి 2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షలు, రైతుబంధు క్రింద ఏటా ఎకరానికి 15వేలు, కౌలు రైతులకు 12 వేలరూపాయలు, 500లకే గ్యాస్ సిలిండర్ ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల మీ బిడ్డగా మీ ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.


ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సరిత తిరుపతయ్య

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు...**
ధరూర్ మండలం ఉప్పేరు గ్రామానికి చెందిన యువత 200ల మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ బండ్ల లక్ష్మిదేవి చంద్రశేఖర్‌రెడ్డి, గంజిపేట్ శంకర్, నల్లారెడ్డి, షామీర్, మోతిలాల్, శ్రీకాంత్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, రంజిత్‌గౌడ్, కొండన్న, గార్లపాడు మల్లేష్, రమేష్ నాయుడు, నరసింహ, విష్ణు, భాషా, నరసింహ, శ్రీను, రవి, పవన్, రాఖీ, అంజి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**విద్యార్థులు ఈనెల 26వ తేదీలోపు అప్‌లోడ్ చేయవచ్చు**



**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 24 ప్రభాతవార్త:** పోలీస్ ఫ్లాగ్‌డే అక్టోబరు 21ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆంగ్లం, తెలుగు, ఉర్దూలో ఆన్‌లైన్ వ్యాస రచన పోటీలకు (8వ తరగతి నుండి పోస్టు గ్రాడ్యుయేషన్‌వరకు) విద్యార్థులను రెండు కేటగిరిలుగా ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపిఎస్ తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు 26.10.2023లోపు తమ వ్యాసాన్ని క్రింది లింక్‌లో సమర్పించాలి. కేటగిరి 1.8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ **విద్యార్థులకు వ్యాసరచన అంశం:**ప్రభావవంతమైన పోలీసింగ్‌కోసం సాంకేతికతను ఉపయోగించడం/ యూస్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఎఫెక్టివ్ పోలీసింగ్, కేటగిరి 2:డిగ్రీ అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన వారు వ్యాస రచన అంశం:సోషల్‌మీడియా దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో/ అరికట్టడంలో పోలీసుల పాత్ర/రోల్ ఆఫ్‌పోలీస్ ఇన్‌కంబటింగ్ మిస్స్ ఆఫ్ సోషల్ మీడియాలింక్‌లో మీపేరు, విద్య, ఇతర వివరాలను నమోదు చేయండి. మీవ్యాసాన్నికాగితంపై వ్రాసి, ఆపై వాటిని ఇమేజ్‌లేదా పిడిఎఫ్‌ఫార్మాట్‌లో 500లపదాలకు మించకుండా వ్రాసి అప్‌లోడ్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## లక్ష మెజార్టీతో గెలిపిస్తాం..

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన లోకిరేవుల కాంగ్రెస్, బిజెపి నాయకులు**



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 24 ప్రభాతవార్త:**గత తొమ్మిదిన్నర ఏళ్లలో జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే ఉంటామని, ఆయన హ్యాట్రిక్ విజయంలో పాలు పంచు కుంటామని లోకిరేవుల నాయకులు తెలిపారు. లోకిరేవు గ్రామ కాంగ్రెస్, బిజెపినాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. లోకిరేవు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్, వెంకటేష్, కుమార్‌లతో సహా (10) చేరారు. బిజెపి నుండి రవి ఆధ్వర్యంలో పలువు రు యువత బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిచారు. రానున్న 40 రోజులు చాలా కీలకమని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు లక్ష మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే...** పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ చీకటి బతుకులే పునరావృతం అవుతాయని రైతన్నలు ఆలోచించి అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కర్ణాటకలో కాంగ్రెస్‌లో పార్టీ తొమ్మిది గంటల కరెంటు హామీఇచ్చి నేడు అయిదు గంటలు కూడా ఇవ్వడం లేదని, కర్ణాటకలో రైతులు నేడు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి కెసిఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపు**
**ఎన్నికల నియమావళిని దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి**
**హాజరు కానున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**


మాట్లాడుతున్న నాయకులు

**బాలానగర్,అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఈ నెల 26వ తేదీ గురువారం ఉదయం 11 గం. లకు బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో జరిగే తన జన్మదిన వేడుకలకు పార్టీలకతీతంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఈమేరకు మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరులసమావేశంలో పట్లప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రతి ఏడాదిమాదిరిగా ఈఏడాది కూడా తన జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య లో నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ వేడుకలకు – మిగతా2లో..

## దొడ్ల జనార్ధన్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చిన్నంబావి,అక్టోబర్ 25,ప్రభాత వార్త :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి దొడ్ల కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి దొడ్ల జనార్ధన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతు సోమ వారం మరణించారు.తన వ్యక్తిగత కార్యద ర్శి మృతి చెందడంతో మంగళవారం జనార్ధన్ రెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే బీరం హర్షవ ర్ధన్ రెడ్డి కొప్పునూరు గ్రామంలో నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతిని ధులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు...

**-కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**పార్టీలకతీతంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యేతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. బిజినపల్లి మండలం మంగనూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే మా గ్రామంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



## కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ...

**-కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. తెల్కపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా దసరా ఉత్సవాలు...

**పాన్‌గల్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** పాన్‌గల్ మండల కేంద్రంతో పాటు కేతేపల్లి తెల్ల రాళ్లపల్లి రేమద్దల మహ్మదాపూర్ చింతకుంట శాగపూర్ చిక్కేపల్లీ తదితర గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.మండలంలో నీ చిక్కేపల్లి మందాపూర్,కేతేపల్లీ గ్రామాల్లో దేవి శరన్నవారాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో పెద్దమ్మ గుడి ప్రాంగణంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు తొమ్మిది రోజుల పాటు వివిధ అలకరణ లో భక్తులకు దర్శనం ఇచ్చారు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు..ఆదివారం మండల కేంద్రంలోని శమీ వృక్షం వద్ద సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డితో పాటు గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పెద్దల ఆశీర్వాదం తీసుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఏదాది ప్రతి ఒక్కరి జీవితంలో భగవంతుడు సుఖశాంతులు వెలుగు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంబరంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

**వీపనగండ్ల,అక్టోబర్ 25 ,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆరో వార్డు కాలనీ మహిళలు చివరి రోజు సద్దుల బతుకమ్మను సంబరంగా వైభవంగా జరుపు కోవడం జరిగింది.మహిళలు సద్దుల బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరించి బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు ఆడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు.చిన్నారులు బతుకమ్మ పాటలకు కోలాటం ఆడుతూ అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు దుర్గ భవాన్ని, సుగుణ,శైలజ,మహేశ్వరి,ఎత్తమ్మ, బుడ్డమ్మ,సుందరమ్మ,శైలజ చిన్నారులు దేదీప్య,సంకీర్తన,గాయత్రి సహస్ర,మీనాక్షి,సిరి,రూప శ్రీ ఇందు తదితరులు పాల్గొని సద్దుల బతుకమ్మను ఊరి చెరువు దగ్గర నిమజ్జనం చేసి మహిళలు గౌరమ్మ కు సూచికగా ఒకరికి ఒకరు పసుపు,కుంకుమలు తీసుకొని మమ్మల్ని చల్లగా చూడమని ప్రార్థిస్తూ సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేశారు.



## ముగిసిన బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్..

**చిన్నంబావి,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న బెక్కెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం విజయవంతంగా ముగిసింది.గత ఐదు సంవత్సరాల నుండి ఏటువంటి ఆటంకాలు లేకుండా 150 మంది ప్లేయర్స్ తో కూడి ఆరు టీములుగా కొనసాగుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగలో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ నాయకులు అందరూ కలిసి బెక్కెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేస్తున్నారనీ నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెక్కెం ప్రీమియర్ లీగ్ సీజన్ 4,5 సీజన్ 5 ల లో వరుసగా రన్నర్ విజయాలతో కొనసాగుతున్న టీం బెక్కెం టైటాన్స్ కావడం విశేషం.ఈ కార్యక్రమంలో చిన్నాంబావి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ,చిన్నంబావి మండల జడ్పిటిసి వెంకటరమణ చిన్నారెడ్డి పెదమారూరు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,ధారా సింగ్,బెక్కెం గ్రామ సర్పంచ్ బోరెల్లి పద్మమ్మ,గ్రామ ఉప సర్పంచ్ కోషిక సుగుణమ్మ,గ్రామ సింగల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి,ముత్యాల వెంకటేష్,దేవుని రాముడు,ఎండి కాసిం,అల్లం కురుమూర్తి కురుమయ్య గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,బెక్కెం టైటాన్స్ ప్లేయర్స్ బండారి రామకృష్ణ,గురుస్వామి,రాకేష్,భాస్కర్, రాజు,అశోక్,విష్ణు,కురుమయ్య,ప్రవీణ్,రాము,శివ,దేవేందర్,మహేష్ విష్ణు,తదితరులు పాల్గొన్నారు.



## భారీగా నగదు వెండి పట్టివేత..

**పాన్‌గల్,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పరిధిలోని పాన్‌గల్ పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి వద్ద రూ.ఒక లక్ష వెయ్యి రూపాయల నగదు 36 కేజీల వెండి పట్టీలు పట్టుకున్నట్లు ఎస్సై వేణు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి వాహనాల తనీకఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి కొల్లాపూర్ నుండి వనపర్తికి తన వాహనం పై వెళ్తుండగా వాహనం ఆపి తనిఖీ నిర్వహించగా అతని వద్ద ఒక లక్ష ఒక వెయ్యి రూపాయలు నగదు 36 కిలోల వెండి కలదు అట్టి వెండికి రూపాయలకు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్లే రసీదు,తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లారాదని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన నాగారం బీఆర్ఎస్ నాయకులు..

**-కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో చేరికలు**

**దేవరకద్ర అక్టోబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం రాత్రి పెద్దఎత్తున కాంగ్రేస్ పార్టీలో చేరారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఆయన నివాసంలో ఈ చేరికలు జరిగాయి.కొండ ప్రశాంత్‌రెడ్డికి దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రేస్ టిక్కెట్ వస్తుందని ఆశిస్తూ నాగారం యువనాయకులు అరుణ్,మైబు,శేఖర్‌ల అధ్వర్యంలో 25కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారందరికి కొండ ప్రశాంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

**బీఆర్ఎస్ పాలనతో విసుగు:కొండ ప్రశాంత్‌రెడ్డి**

కాంగ్రేస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ కుటుంబ పాలనతో విసిగి వేసారిన వారంతా కాంగ్రేస్ పార్టీలో చేరుతున్నారన్నారు.పార్టీ పటిష్టతకు అందరం సమిష్టిగా పాటేపడుదామన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ కనివిని ఎరుగని రీతిలో విజయదుంధుభి మోగిస్తుందన్నారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ తమ ధ్యేయంగా పెట్టుకొన్నదన్నారు.అందుకే నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కాంగ్రేస్ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను ఆయన వివరించారు.



కాంగ్రేస్‌లో చేరిన వారితో కొండ ప్రశాంత్‌రెడ్డి

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఇస్తుందన్నారు.అలాగే నిరుద్యోగులకు నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తుందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తుందన్నారు.వెనుకబడిన వర్గాల విధ్యార్థులందరికి ఫీజు రియంబర్సమెంట్,ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికే రూ.2లక్షల ఉద్యోగాలు, అమరుల తల్లితండ్రులకు రూ.25వేల పెన్షన్,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,భూమిలేని నిరుపేదలకు ప్రతిఏడాది రూ.12వేలు, అంబేద్కర్ అభయహస్తం ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఆర్థికసహాయం, ఇళ్ళులేని ప్రతి ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలం ఇంటి నిర్మానికి రూ.6లక్షలు,రూ.500లకే గ్యాస్ సిలిండర్,చేయూత కింద ప్రతి నెల రూ.4వేల పెన్షన్,18 ఏళ్ళు పై బడిన విధ్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటర్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సాయం,రైతులకు,కౌలురైతులకు రూ.15వేలు పెట్టుబడి సాయం,ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంచడంతో పాటు ఎస్సీ వర్గీకరణకు గట్టి చర్యలను కాంగ్రేస్ పార్టీ తీసుకొంటుందని కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం యువనాయకులతో పాటు కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,మనిదీప్,అంజి తదితరులు పాల్గొన్నారు.



కొండ ప్రశాంత్‌రెడ్డిని అభినందిస్తున్న వృద్ధుడు

## మహిసురమర్ధిని అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..

**-ముగిసిన దేవిశరన్నవరాత్రి వేడుకలు**

**దేవరకద్ర,అక్టోబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా ముగిసాయి. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారికి సాంప్రదాయ రీతిలో వివిధ పూజలు నిర్వహించారు.ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర,లక్ష్మీపల్లి కనకదుర్గా మాత,కౌకుంట్లలలోని ఆలయాలలో ఆమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిచ్చారు.

**దేవరకద్రలో వాసవిమాత అలయంలో..** దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు సోమవారం రాత్రి మహిసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అలాగే కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు.



కౌకుంట్లలో దుర్గామాత ఊరేగింపు



వాసవిమాత అలయంలో దుర్గామాతకు పూజలు

**లక్ష్మీపల్లిలో..** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు సోమవారం అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.కౌకుంట్లలో దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు.అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జూపల్లి మంచి మనసున్న వ్యక్తి :ఇంద్రకంటి వెంకటేష్

**వీపనగండ్ల,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సంగినేనిపల్లి గ్రామంలో రెండో రోజుల క్రితం అనారోగ్యంతో మీసాల రామస్వామి మరణించిన విషయం తెలుసుకొని తన అనుచరులతో రామస్వామి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.అదేవిధంగా వారి కుటుంబానికి మనోధైర్యన్ని చెప్పడం జరిగింది.ఆ తర్వాత ఇదే గ్రామానికి చెందిన బోరెల్లి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చికిత్స కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంద్రకంటి వెంకటేష్ మాట్లాడేతూ జూపల్లి కృష్ణారావు నిరుపేదలు ఇబ్బందులో ఉంటే వెంటనే స్పందించి తన ఔదార్యాన్ని చాటుకుంటారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి,వికలాంగుల సంఘ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు మీసాల మోహన్,వల్లి శెట్టి వీరయ్య, జర్నలిస్టు మీసాల కార్తీక్, చెన్నారెడ్డి, రామ్ రెడ్డి,మీసాల కురుమయ్య,మీసాల రమేష్ కరుణా కర్ సంగమోని జగదీష్,మీసాల వంశీ, మీసాల జయరాం,మీసాల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామ సర్పంచ్ మౌలాలి,జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్

## దేవరకద్రలో ఘనంగా విజయదశమి వేడుకలు..

**- జమ్మీచెట్లకు పూజలు - ఆడపడుచులతో కళకళలాడిన ఇళ్ళు**

**దేవరకద్ర అక్టోబరు 24 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో విజయదశమి(దసరా) పర్వదిన వేడుకలు సోమవారం అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు నూతన వస్త్రాలు ధరించి సన్నాయి వాయిధ్యాల మధ్య ఊరేగింపుగా వెళ్ళి జమ్మీచెట్లకు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. అనంతరం బంగారం(జమ్మీ ఆకులను)ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. దేవరకద్రలో సర్పంచ్ కొండ విజయలక్ష్మీ అధ్వర్యంలో పట్టణ ప్రజలు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.దసరా పండుగ సందర్భంగా ఆడపడుచులతో ఇళ్ళు కళకళలాడాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో కూడ విజయదశమి(దసరా)పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు సన్నాయి వాయిధ్యాల మధ్య ఊరేగింపుగా వెళ్ళి జమ్మీచెట్లకు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వమించారు. అనంతరం బంగారం(జమ్మీ ఆకులను)ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



వాసవిమాత అలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జమ్మికొమ్మలకు పూజలు చేస్తున్న కొండ ప్రశాంత్‌రెడ్డి

## జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రివర్యులు, జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే పెదయ్యపల్లి చౌరస్తాలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ సిబ్బందికి సహకరించాలని అభిమానులకు ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉదిత్యాల మల్లేష్, శివానందరెడ్డి, రామస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, జమీర్‌పాషా, మనోహర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, తెప్పమని ముదిరాజ్, శ్యాంసుందర్‌రెడ్డి, లింగం పాల్గొన్నారు.

## కృష్ణానది తీరంలో అమ్మవారికి చక్రస్నానం..

**ధరూర్,అక్టోబరు 24 ప్రభాతవార్త :** గద్వాల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాలకు కృష్ణానది తీరంలో చక్రస్నానం నిర్వహించారు.కార్యక్రమంలో గద్వాలపట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరు బిల కంటిరామురాధిక దంపతులు,ప్రధానకార్యదర్శి నరహరిశ్రీనివాసులు,కౌన్సిలర్ యువజన సంఘం అధ్యక్షులు బాణాల వెంకటరమణ,మహిళా సంఘం అధ్యక్షురాలు జి.మధుమతిఆర్యవైశ్యులు,మహిళలు పాల్గొన్నారు.



## బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ ఓటర్లు బిఆర్ఎస్‌లో చేరిక

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**ధరూర్,అక్టోబరు 24 ప్రభాతవార్త :** ధరూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయరాములు, డిసి ఎం వెంకటేష్, నూతన యువ ఓటర్లు మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చేందుకు సుమారు 50 మందిని బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ కండుఎకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నర్సింహులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని యువకుడి శవం లభ్యం

**పాన్‌గల్,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లాయిపల్లి గ్రామంలోని ఈదుల చెరువులో గుర్తు తెలియని యువకుడి శవం లభ్యమైనట్లు ఎస్సై వేణు తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు యువకుని వయస్సు 40,45 సంవత్సరాలు ఉంటుందన్నారు మృతునికి బట్టతల నలుపు రంగు ముఖము మొలతాడుకు నాగు పాము గుర్తు కల తాయత్తు ఉందన్నారు. వివరాలు తెలిసినవారు 8712670616 నంబర్ కు గాని స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం తెలుపగలరని కోరారు.



# ముగిసిన శరన్నవరాత్రులు..!!

**- ఘనంగా దుర్గామాత శోభాయాత్ర..**





**భూత్పూర్,అక్టోబర్ 24,ప్రభాతవార్త :** తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ప్రతీ ఏటా ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజు నుంచి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకో అలంకారంలో కొలిచిన భక్తులు,దుర్గాదేవి ఉపాసకులు పదో రోజు మహిషాసురమర్ధినిగాను,శ్రీరాజరాజేశ్వరి అమ్మవారుగాను దర్శనమిచ్చారు.శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామాలు, పట్టణాలలోని ఆలయాలు శోభాయమానంగా మారాయి.మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో,అఖండ భజన పరాయణాలతో రోజొక రూపంలో అమ్మవారిని దర్శించుకుంటూ తరించారు.ఇక చివరి రోజు అమ్మవారి ఊరేగింపు,శోభాయాత్రలో భక్త సందోహం కన్పించింది. పార్టీల కతీతంగా ఆయా పార్టీల నేతలు అమ్మవారి శరన్నవరాత్రుల్లో పాల్గొని తమ తమ భక్తిని చాటుకున్నారు.భూత్పూర్ శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో అమ్మవారికి అలంకరించిన చీరలను వేలం ద్వారా భక్తులు పోటీ పడి కొనుగోలు చేసి ఇళ్లకు తీసుకెళ్లారు.భూత్పూర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,టి మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య తదితరులు అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొనగా, మద్దిగట్లలో ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,సర్పంచి ప్రియాంక తదితరులు అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు.ఇక పోతులమడుగులో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, రామ్ములవల్లిలో సర్పంచి శ్రీనివాసులు,అమిస్తాపూర్‌లో మూస బాలస్వామి, మూస సాయిలు,ఆగిరి సత్యం,శివరాజు, తాటిపర్తిలో సర్పంచి ఆకుల వెంకటయ్య తదితరులు అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో జమ్మి చెట్టుకు పూజలు...



**-వెండి చీరలో అమ్మవారు**

**కల్వకుర్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టుకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దసరా అంటేనే షమీ పూజ, వేద పండితుల వేద మంత్రాలు పటిస్తూ దసరా ప్రాముఖ్యతను వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి జరుపుకుంటామని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. పూజా అనంతరం అందరికి జూలూరి రమేష్ బాబు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా సందర్భంగా వాసవీమాతను వెండిచీరతో అలంకరించారు. వాసవీ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హజరై షమీ పూజలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అశోక్, కార్యదర్శులు రాఘవేందర్, రాము, కోశాధికారులు డాక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్, వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.



## అదుపు తప్పితే ప్రమాదమే...!

**ఇలా ప్రయాణం పొంచి ఉన్న ప్రమాదం..ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది..?**

**చిన్నచింతకుంట,అక్టోబరు 24 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు పలు వాహనాల్లో పరిమితికి మించి వెళ్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు ప్రమాదమని తెలిసినా ఎక్కువ సంఖ్యలో ఆటోలో 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో పత్తితీసే కూలీ పనులకు వెళ్తున్నారు. మదనాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 10 నుంచి 20 ఆటోలలో పరిమితికి మించి ఎక్కువ సంఖ్యలో కూలీలు ఆటోకు వేలాడుతూ పై భాగంలో కూర్చుని వెళుతున్నారు. ప్రమాదం అని తెలిసినా పొట్టకూటి కోసం వెళుతున్నామని కూలీలు తెలుపుతున్నారు. ఒకవేళ ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తే భగవంతునిపై భారం వేసి వెళ్తున్నామని కూలీలు తెలుపుతున్నారు. కానీ ఆటోకు సరిపడా కూలీలను తీసుకెళ్లకుండా ఆటో యజమానులు ఎక్కువ సంఖ్యలో కూలీలను తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. తమ ఆటోలో ఎంత మంది కూలీలు సరిపోతారో అంతే మందిని తీసుకెళ్తే బాగుంటుందని పలువురు తెలుపుతున్నారు. ఇలా ప్రయాణం ప్రమాదమని తెలిసినా వ్యవసాయ కూలీలు కూలీ పనులకు వెళ్తున్నారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు అధిక సంఖ్యలో కూలీలను తరలిస్తున్న ఆటోలపై దృష్టిసారించి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారని ఆటో డ్రైవర్లకు అధికారులు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని పలువురు కోరుతున్నారు.





## భక్తి శ్రద్ధలతో విజయదశమి వేడుకలు..

**-షమీ పూజలో పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు**

**వెల్దండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విజయదశమి పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు నూతన దుస్తులు దరించి షమీ వృక్షానికి సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. షమీ పూజా అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో గ్రామస్తులు యెన్నం కృష్ణారెడ్డి, చిందం కృష్ణయ్య, విజయేందర్‌రెడ్డి, శశిపాల్‌రెడ్డి, లింగం ముదిరాజ్, జంగిలి నిరంజన్, ఎర్ర శ్రీను, శ్రీశైలం ముదిరాజ్, గెల్వలాచారి, క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, రామాచారి, నిరంజన్‌గౌడ్, గుద్దటి ప్రభాకర్‌రెడ్డి, జంగిలి యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.



## భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల్లో విజయదశమి పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు నూతన దుస్తులు దరించి షమీ వృక్షానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవీమాతను ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమి వేడుకల్లో పాల్గొన్న నేతలు..!!

**-శమీవృక్షాలకు ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన మున్సిపల్,మండల పరిషత్ చైర్మన్లు..**

**భూత్పూర్, అక్టోబర్ 24,ప్రభాతవార్త :** విజయదశమి(దసరా)వేడుకలు భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో సోమవారం ఆయా ప్రాంతాల నేతలు,గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శమీ వృక్షాలు(జమ్మిచెట్టు)కు నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆప్తులు,బంధువులు,మిత్రులకు శమీపత్రాలను పంచి పరస్పరం శుభాకాంక్షలు తెల్పుకున్నారు. భూత్పూర్‌లో జరిగిన దసరా ఊరేగింపులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొని శమి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి స్వగ్రామం మద్దిగట్లలో దసరా పండుగను పురస్కరించుకుని జరిగిన జమ్మిచెట్టు ప్రత్యేక పూజలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి పాల్గొని గ్రామస్తులు,యువకులు,పార్టీ నాయకులు,కారకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.పోతులమడుగులో మనెమోని,తాటిపర్తిలో సర్పంచి ఆకుల వెంకటయ్య,రావులపల్లెలో సర్పంచి శ్రీనివాసులు,మద్దిగట్లలో సర్పంచి ప్రియాంకరెడ్డి,భట్టుపల్లిలో సర్పంచి అంజనేయులు నాయక్ తదితరులు దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి ఆలయంలో శమీపూజ

**చిన్నచింతకుంట,అక్టోబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాలలో దసరా ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. దశమి నక్షత్రం సోమ, మంగళవారాల్లో రావడంతో ప్రజలు రెండు రోజులు విజయదశమి వేడుకలను జరుపుకున్నారు. గ్రామాలలో పితృదేవతలకు పిండి వంటలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం హిందువులందరు శమీ వృక్షానికి పూజలు నిర్వహించి చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామని వేద పండితులు తెలిపారు. అనంతరం శమీ ఆకును ఇష్టదైవాల ముందు ఉంచి ఒకరినొకరు శమీ ఆకును అందించి ఆలింగనం చేసుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవార శ్రీ కురుమూర్తి దేవస్థానంలో దసరా ఉత్సవంలో భాగంగా వేదపండితులు శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. మండల ప్రజలు దసరా పండగను సంతోషంగా జరుపుకున్నారు.

# ముగిసిన శరన్నవ రాత్రోత్సవాలు...

**వెల్దండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ అలంకరణలో అలంకరించి నిత్య పూజలు నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారి వద్ద మహాయజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు పలువురు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయన్నారు. అమ్మవారిని భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ శాంతులతో పాటు అష్టయిష్వర్యాలు సమకూరుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శరన్నవరాత్రోత్సవాలను అంగరంగా వైభవంగా, కన్నుల పండువగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించి నిత్య అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. పాండురంగనాయక దేవాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి శోభయాత్ర నిర్వహించి శోభయాత్రలో మహిళలు కోలాటాలు వేస్తూ కోలాహాలంగా సందడి చేస్తూ నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, కిషన్‌రావు, రంగారావు, శ్రీనివాసాచారి, చెన్నయ్యాచారి, దశరథం, రాజేష్, వెంకటేష్, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.



పాండురంగనాయక స్వామి దేవాలయ అమ్మవారి నిమజ్జన శోభయాత్ర



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే ఆల సమక్షంలో భారీగా చేరికలు..!!

**భూత్పూర్, అక్టోబర్ 24,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికల పరంపర కొనసాగుతునే ఉంది.విజయదశమి రోజున ఎమ్మెల్యే ఆల భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని తండాలు,వార్డులతో పాటు మండలంలోని ఎల్కిచర్ల గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా భూత్పూర్ మున్సిపాలిటీ మూడో వార్డు నక్కలబండతండా నుంచి దాదాపు 100 మందికి పైగా యువకులు,బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేఆల వెంకటేశ్వంరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పట్ల తెలంగాణ ప్రజలకు మిక్కిలి ప్రీతి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు, తండాలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయని పేర్కొన్నారు. దళితబంధు, రైతు బంధు,రైతు బీమా,డబుల్ బెడ్ ఇళ్లు వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని స్పష్టం చేశారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి తండావాసులు,యువకులు,ఇతరపార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.భూత్పూర్ పట్టణంలోని 4,10 వార్డుల నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు కార్యకర్తలు, యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.తమ ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ వల్లనే సాధ్యపడు తుందని యువకులు,ఇతర పార్టీల కార్యకర్తలు పేర్కొంటూ తమ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల పేర్కొన్నారు.ఇదే విధంగా మండలంలోని ఎల్కిచర్ల గ్రామం బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల సమక్షంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్ మూడో వార్డు కౌన్సిలర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి,మురళిధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,రాము రోథోడ్,గోపాల్ నాయక్,సత్తూర్ సురేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం యాదయ్య,గడ్డం రాములు,పదో వార్డుకు చెందిన ఎస్ హరీష్‌గౌడ్,రాజు,జావీద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నక్కలబండ తండావాసులు,యువకులు



ఎల్కిచర్లలో ఎమ్మెల్యే అల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తలు,నాయకులు

# విజయాలు చేకూర్చే విజయదశమి:ఎమ్మెల్యే బీరం

**కొల్లాపూర్,అక్టోబరు 24 ప్రభాతవార్త :** ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, విజయదశమి నుండి విజయాలు చేకూర్చాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని కొల్లాపూర్ శమీవృక్షం, వరిదేల శమీవృక్షం దగ్గర దుర్గామాతను సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఇంటిదగ్గర నుండి బస్‌డిపో రోడ్డులో ఉన్న శమీవృక్షం, వరిదేల శమీవృక్షం వరకు భారీ ర్యాలీగా వచ్చిన శమీవృక్షాన్ని దర్శించుకు న్నారు. విజయదశమిని పురస్కరించుకుని వరిదేల శమీవృక్షం దగ్గర దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బస్‌డిపో రోడ్డులో ఉన్న శమీవృక్ష అబివృద్ధికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. అలాగే వరిదేల శమీవృక్షం ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 20 లక్షల నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. విజయాలను ప్రసాదించే విజయదశమి పండగను కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ప్రజలందరికి బీరం హర్షవర్ధన్‌రెడ్డి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా జరుపుకునే పండగలలో విజయదశమి మనందరికి ఒక ప్రత్యేకమైన పండగని, ఈ రోజున ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో దుర్గామాతను పూజించడం జరుగుతుందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పంగను జరుపుకుంటారన్నారు. ప్రతిఇంట దసరా పర్వదిన శోభ సంతరించుకోవాలని అందరిలోనూ సంతోషం తాండవించాలని అందరిలోనూ సంతోషం తాండవించాలని, అమ్మవారి ఆశీస్సులు, కరుణా కటాక్షాలతో నిత్యం ప్రజలందరు ఆనందంగా జీవించాలన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో విజయాన్ని అందుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్ధి పాలన, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



దుర్గామాత దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# రాబోయే ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా కృషి చేయాలి..

**జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్ ఐపిఎస్**

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు 24 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన నేరాలలో నేర విచారణ మరింత వేగవంతంగా నిర్వహించి కోర్టుల్లో పకడ్బందీగా చార్జిషీట్ వేయడం ద్వారా రాబోయే ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిపేందుకు అధికారులంతా కృషి చేయాలని జోగులాంబ డిఐజి ఎల్ఎస్ చౌహాన్ తెలిపారు. ఎన్నికల కోడ్ సందర్భంగా జోన్ పరిధిలో రాబోయే ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిపేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఎన్నికల కోడ్‌లో నమోదయ్యే కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి జోగుళాంబ జోన్‌లోని గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల పోలీసు అధికారులకు డిఐజి ఆధ్వర్యంలో తెలంగాణ పోలీస్ లీగల్ అడ్వైజర్ రాములు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఎన్నికల కోడ్ సందర్భంగా అయ్యే కేసులను నమోదు చేసే క్రమంలో పాటించాల్సిన సెక్షన్ ఆఫ్‌లా ఆయా కేసుల్లో సమగ్ర విచారణ ఏ విధంగా చేపట్టాలి, ఛార్జిషీట్ నమోదుపై శిక్షణలో క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్ రాములు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి నేరం జరిగినప్పుడు నేర విచారణాధికారి మొదట అది ఎన్నికల కోడ్ ఉల్లంఘన లేదా అని చూడాలని అలాగే నేర విచారణ అనేది కేసుకు సంబంధించిన ఎలాంటి సందేహాలు లేని సాక్ష్యాలను సేకరించాలని అన్నారు. ఎన్నికల ఉల్లంఘనకు సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించాలని, పకడ్బందీ చార్జిషీట్ వేయడం ద్వారా కోర్టులలో ఎదురయ్యే సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. సాక్ష్యాలను సేకరించడంలో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని అన్నారు. డిఐజి మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు పరుస్తూ పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్, వనపర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల ఎస్పీలు, జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జోగుళాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్

# ఎమ్మెల్యేని కలిసిన దయ్యాపు రాధాకృష్ణ..

**ఎమ్మెల్యేకు పూల బొకే ఇచ్చి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక సంఘాల నాయకులు**



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సామాజిక సంఘాల నాయకులు



ఎమ్మెల్యే బీరంకు పూల బొకే అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సామాజిక సంఘా నాయకులు

**వీపనగండ్ల, అక్టోబర్ 25,ప్రభాతవార్త :** కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కెవిపిఎస్,ఎమ్మార్పీఎస్, తెలంగాణ దండోం,మాల మహానాడు సామాజిక సంఘాల నాయకులు సోమవారం నాడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని కలిసిన ప్రజాసంఘాల నాయకులు కలవడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ మాట్లాడుతూ,దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకాన్ని ఎన్నికల కోడ్ కు ముందే నమోదైన వ్యక్తులకు వెంటనే దళిత బంధు అమలు చేయాలన్నారు.అలాగే నిరుపేద దళితులకు మూడెకరాల భూమి పథకం కొనసాగించాలని,దళితులకు 101,నుండి, 300 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలని,అలాగే గ్రామానికి సంబంధించిన వివిధ సమస్యల పైన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వివరించిన తరువాత స్పందించిన ఎమ్మెల్యే తెలంగాణ దండోరా,కేవీపీఎస్,వెంటనే రానున్న రోజుల్లో పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి డి మురళి,నాగశేషి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**లింగాల,అక్టోబరు 24 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలని కోమటికుంట గ్రామానికి చెందిన సోషల్ మీడియా అధ్యక్షుడు కొంగరి శ్రీకాంత్, 100 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జయంత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వలబాలరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీని ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని హ్యాట్రిక్ గెలుపు కోసం తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

**వెల్దండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన పల్లెమోని బాలకిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం మృతుడి కుటుం బానికి అందించారు. కార్యక్రమంలో యాదగిరి,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## దొడ్ల జనార్ధన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చిన్నంబావి,అక్టోబరు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన దొడ్ల జనార్ధన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గన్నగారి శ్రీలతరెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎంపిపి గాదెల సుధారాణిలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.గాదెల సుధారాణి రత్నప్రభా కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కెసిరెడ్డి, ప్రభాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## దసరా సందర్భంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్ కృష్ణవేణి..!!



**భూత్పూర్, అక్టోబర్ 24,ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని భూత్పూర్ మున్సిపాలిటీ ఐదోవార్డు కౌన్సిలర్ మూస కృష్ణవేణిబాలస్వామి సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.కౌన్సిలర్ ఔదార్యాన్ని పలువురు ప్రశంసించారు.

